సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 26, మే 2024 పేజీలు - 8

# టీ.ఎస్.ఈసెట్.లో 13వ ర్యాంకు సాధించిన గుమ్మడవెల్లి లావణ్య



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన.పేద వైశ్యుడు గుమ్మడవెల్లి చంద్రశేఖర్ తన కూతురు చిన్ననాటి నుండి 5వ తరగతి వరకు గొట్టిపర్తి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నారు. ఆ తదుపరి పై చదువుల కోసం మంచి మెరిట్ సాధించాలని ప్రైవేటు పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం పదో తరగతి చదివిన పాఠశాలమాంటిసోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 10వ తరగతి వరకు చదివారు. ఆ తర్వాత పై చదువుల కోసం హైదరాబాదులో. పాలిసెట్టిలో మంచి ర్యాంకు రావడం పాలిటెక్నిక్ ఐసెట్ మాసబ్ ట్యాంక్‌లో సీటు రావడం అదృష్టంగా భావించారు. ఈసీఈ బ్రాంచ్ లో 9.94, సి జి పి ఏ పూర్తయింది. టీఎస్ ఈసిఈటి లో 13వ ర్యాంకు వచ్చింది. ఈసీఈ విభాగంలో ఇంటిగ్రేటెడ్ ర్యాంకు 96 వా ర్యాంకు రావడంజరిగింది. లావణ్యకు హర్షం వ్యక్తం చేశారు. వారి కుటుంబాన్ని గ్రామ ప్రజలు, బంధువులు అభినందించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్నను గెలిపించండి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా పాలన సాగిస్తుందని, ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ శనివారం నల్గొండ పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన నల్గొండ నియోజకవర్గస్థాయి పట్టభద్రుల సమావేశంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే ప్రతి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో అన్ని వ్యవస్థలను విధ్వంసం చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నిలబెట్టుకుంటామని పేర్కొన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేసి తీరుతామని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గ్రాడ్యుయేట్ ఓటర్లంతా తీన్మార్ మల్లన్నకు అండగా నిలిచి గెలిపించాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మల్లన్నపై ఎన్నో కేసులు పెట్టి ఇబ్బందుల గురిచేసిందని అన్నారు. అయినప్పటికీ తీన్మార్ మల్లన్న కెసిఆర్ ప్రభుత్వ అక్రమాలను ఎండగట్టాడని అన్నారు.ప్రశ్నించే తత్వం ఉన్న తీన్మార్ మల్లన్న గెలిస్తే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న పోటీలో ఉంటే బిఆర్ఎస్ నాయకులు జంకుతున్నారని అన్నారు. ఆయన ఓటమికి అనేక కుట్రలు పన్నుతూ దుష్ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. నల్లగొండ అంటేనే కాంగ్రెస్ అడ్డ అని, ఇక్కడ మల్లన్నకు అత్యధిక మెజార్టీ రావాలని కోరారు. తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తి చట్టసభలలో ఉంటే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈనెల 27న జరిగే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓట్లతో అత్యధిక మెజార్టీతో



గెలిపించాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే రాజకీయాల్లో సమూల మార్పులు తీసుకువస్తానని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయిస్తానని స్పష్టం చేశారు. గ్రాడ్యుయేట్ ఓటర్లంతా మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్దే సుమన్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, సిపిఎం నాయకులు ఎండి సలీం, సయ్యద్ హాషం, మైనార్టీ నాయకులు బషీర్, ఎంఏ ఖాన్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, పలువురు కౌన్సిలర్లు ,మాజీ కౌన్సిలర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రాడ్యుయేట్ ఓటర్లు పాల్గొన్నారు.

# ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ దే గెలుపు

- మాజీమంత్రి దామోదర్ రెడ్డి
- సూర్యాపేటలోనే ఉంటూ నాన్నతో పాటే ప్రజా సేవ
ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన హైకోర్ట్ ప్రముఖ
న్యాయవాది నకిరేకంటి ఉపేందర్



సూర్యాపేట చివ్వెంల, మేజర్‌న్యూస్ : ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ దే గెలుపని, ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు నాగిరెడ్డి రవీందర్ రెడ్డి, హైకోర్టు ప్రముఖ న్యాయవాది నకిరేకంటి ఉపేందర్ ఆధ్వర్యంలో ఇమాంపేట గ్రామస్తులు 100మంది పార్టీలో చేరారు. వీరికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేనారెడ్డిలతో కలిసి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేపు జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి తీన్మార్ మల్లన్నను

మిగతా 2లో

# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో సోమవారం నిర్వహించనున్న ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను వెంకటేశ్వర్ రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్ వద్ద అన్ని రకాల సౌకర్యాలైన త్రాగునీరు, టెంట్లను, మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ ఉదయం ఎనిమిది గం.ల నుండి సాయంత్రం నాలుగు గం.ల వరకు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దొడ్డి నరేష్, పంచాయతీ కార్యదర్శి శివ, తదితరులు పాల్గొన్నారు.




# ఏంఎల్‌సి ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

## ఎన్నికల అధికారి దాసరి హరిచందన



నల్గొండ జిల్లా బ్యూరో

వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్- ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక రిటర్నింగ్ అధికారి దాసరి హరి చందన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుండి ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న 12 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన మెటీరియల్ సరఫరా, బ్యాలెట్ బాక్సుల సీలింగ్, వాటిని తిరిగి రిసెప్షన్ కేంద్రాల తేవడంలో పాటించాల్సిన జాగ్రత్తలపై తెలియజేశారు. బ్యాలెట్ బాక్సులు సీల్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే స్టిక్కర్లు, ఏజెంట్ల సంతకాలు వంటి అన్నింటిపై వివరంగా తెలియజేశారు ప్రతీ పోలింగ్ కేంద్రానికి 50 మంది ఓటర్లకు ఒక వైలెట్ కలర్ స్కెచ్ పెన్ ఇవ్వడం జరుగుతుందని, దాని ద్వారానే ఓటరు ఓటు వేసేలా చూడాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సలను క్లోజ్ కంటైనర్‌లో మాత్రమే నల్గొండకు పంపించాలని కోరారు. ప్రిసైడింగ్ అధికారి డైరీ, ఫారం- 16లను పరిశీలించేందుకు అన్ని జిల్లాలలో సరిపోయినన్ని బృందాలను ఏర్పాటు చేయాలని, పిఓ డైరీ పూర్తిగా కరెక్టుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రిసెప్షన్ సెంటర్లో అప్పగించాల్సిన డాక్యుమెంట్లు అన్ని పూర్తిగా అందించేలా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బందికి వసతులు, వారి సంక్షేమంపై దృష్టి సారించాలని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ సమయానికి 48 గంటల ముందు ప్రచారం చేయకూడదనే విషయాన్ని, అలాగే 144 సెక్షన్ విధింపు, పోలింగ్ రోజు, పోలింగ్‌కు ముందు రోజు ప్రింట్ మీడియాలో జారీ చేసే రాజకీయ ప్రకటనలకు ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందిగా రాజకీయ పార్టీలకు అభ్యర్థులకు తెలియజేయాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు తీసుకువచ్చే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పోలింగ్ ముగిసిన తర్వాత అర్ధరాత్రి సమయానికి నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చేలా చూడాలని, ఎట్టి పరిస్థితులలో మరుసటి రోజు ఉదయం 5 గంటలకు వాటిని స్ట్రాంగ్ రూమ్‌లో సీల్ చేసే విధంగా సహకరించాలని కోరారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియజేసేందుకు టీములను ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మహిళ ,పురుష ఓటర్ల శాతాన్ని వేరువేరుగా పంపించాలని, పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతించకూడదని, అంతేకాక వాటర్ బాటిల్లు, ఇంక్ పెన్నులు లాంటివి తీసుకురాకుండా పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, డిఆర్ఓ డి.రాజ్యలక్ష్మి, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు.

# ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ దే గెలుపు

*(మొదటిపేజీ తరువాయి)*

అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో లాగానే ఇక 20 ఏండ్ల పాటు దేశంలో, రాష్ట్రంలో, సూర్యాపేటలో కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగుతుందని అన్నారు. ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ తాను కూడా నాన్న తోనే నిత్యం సూర్యాపేట లోనే ఉంటానని, పార్టీ కార్యకర్తల యోగక్షేమాల కోసమే ఇక ముందు నా జీవితం కొనసాగుతుందని తెలిపారు. కష్టం వచ్చిన ప్రతి కార్యకర్త తనతోనే నేరుగా కష్టాన్ని, సమస్యని విన్నవించుకోవచ్చని అన్నారు. మూడు రంగుల జెండాని శాశ్వత కాలం కాపాడడం కోసం ప్రతి ఒక్కరు అహర్నిశలు పని చేయాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లన్నను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నకిరేకంటి బాలకృష్ణ, మాజీ సర్పంచ్ పాముల ఉపేందర్, నాయకులు మామిడి సైదులు,నకెరేకంటి యుగంధర్, నకరికంటి నరేందర్, దాసరి శివ, నకిరేకంటి సతీష్, నరేందర్ యువ నాయకులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల స్వైర విహారము

## గొర్రె మృతి రెండింటికి గాయాలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : వీధి కుక్కల స్వైర విహారము గొర్రె మృతి రెండింటికి గాయాలు అయిన ఘటన మండలంలోని చోల్లేడు గ్రామములో శనివారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బండారి కోటయ్య గొర్రెల కాపరి రోజు వారీగా గొర్రెలను మెపడానికి ఇంట్లో నుంచి వెళుచుండగా విధి కుక్కలు వెంట పడి గొర్రెల పై దాడి చేసినాయి. ఈ దాడులలో మూడు గొర్రెలను గాయ పడగా అప్పటికప్పుడే ఒక గొర్రె వెంటనే మృతి చెందింది. మరో రెండు గొర్రెలు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాయనీ బాధితుడు బండారి కోటయ్య కన్నీరు మున్నీరు అయ్యాడు.విధి కుక్కల స్వైర విహారం వలన రూ. 30,000 నష్టం వాటిల్లింది అవేదన వ్యక్తం చేశారు.ప్రతి గ్రామంలో విధి కుక్కలు గొర్రెల మంద కంటే ఎక్కువ ఉన్నాయని గ్రామాల రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు జంతూ సంరక్షణ చట్టాన్నికి వెసులు బాటు కల్పించి విధి కుక్కల బెడద నుండి కాపాడాలని రైతులు వేడుకుంటున్నారు.గొర్రెలు కాసుకొని జీవనం కొనసాగుతున్న నాకు ప్రభుత్వం నుండి నష్టం పరిహారం అందేలా అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్శిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్శిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్శిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే వుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ–పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో
భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ – బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య వుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందాం.

# జీఎస్టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ : ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృాఎషి మొత్తం ప్రకృాఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృాఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆవుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్ధాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృాఎద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ వుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!

అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్ర ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

# ఇదేనా సుపరిపాలన ?

ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్ళు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్ళు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తరప్రదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలుపుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం లేదు. నిజానికి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల వలన పంటల దిగుబడి పెరిగింది. ఆ మేరకు పెట్టుబడులూ పెరిగాయి. దీంతో పెరిగిన దిగుబడులకు తగిన గిట్టుబాటు ధర రాక అయినకాడికి అమ్ముకోక తప్పని పరిస్థితి రైతులకొచ్చింది. ఫలితంగా పెట్టుబడికోసం చేసిన అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా రైతును వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లను వ్యవసాయంలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నది. ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం...! ఎన్నికల ముందు రుణమాఫీ అన్నారు. కొత్తగా రుణసాయం అందిస్తామన్నారు. పంట సాగులో పెట్టుబడికి అదనంగా 50శాతం లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు. మూడేండ్ల కింద చెప్పిందే చేయండని అడుగుతున్నారు రైతులు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందుకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, అణచివేతలు, అపహాస్యాలను కానుకగా ఇస్తారా..!? ఇదేనా బీజేపీ సుపరిపాలన..?

# నిప్పుల కొలిమి

నాంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. నీళ్లు లేక జనం గొంతెండుతోంది. రోళ్లు పగులుతున్నాయి. భూపాలపల్లి జిల్లా చెల్పూరులో 50 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. ప్రజలు అతలాకుతలమవుతున్నారు. భద్రాద్రిలో భార్యభర్తలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఎండవేడిమిని తట్టుకోలేక సూర్యోద్రేకానికి భస్మీపటలమైంది. 1901 నుండి నేటి వరకు ఇంత ఘనం ఎండలు ఎప్పుడూ నమోదు కాలేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సూర్యుడి ఉగ్రతాపానికి ఉష్ణోగ్రతలు పైకి ఎగబాకుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు ముందే హెచ్చరించారు. అయినా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. నల్లగొండ జిల్లాలో రైతు సమగ్ర సర్వేకు వెళ్లిన ఏఈఓ వడదెబ్బ తాకి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృాఎతిచెందాడు. పెద్దపల్లి జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్త విధులు ముగించుకుని వస్తుండగా వడగాలి తగిలి జ్వరంతో మరణించింది. పొలంలో మంటలు ఆర్పేందుకు వెళ్ళిన ఇద్దరు రైతులు సజీవదహనమయ్యారు. తెలుగురాష్ట్రాలలో రోజుకు సగటున 20మందికి పైగా సూర్యతాపానికి బలవుతున్నారు. సాధారణం కన్నా 5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగితే వడగాలులుగా గుర్తిస్తారు. 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటితే ప్రజలు వడదెబ్బకు గురవుతారు. ఆరోగ్యశాఖ తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 6384 మందికి వడదెబ్బ తగిలినట్టు ప్రకటించారు. 171 మంది చనిపోయినట్టు ప్రకటించారు. ఈ లెక్కలు ప్రభుత్వ ఆస్పత్రిలో నమోదైనవి మాత్రమే. ఇంకా ప్రయివేటు ఆస్పత్రులలో లెక్కలు తీసుకుంటే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గత నాలుగేండ్లలో వడదెబ్బకు దేశవ్యాపితంగా 4620 మంది చనిపోయారు. అందులో తెలుగు రాష్ట్రాల ప్రజలే 90శాతం పైగా ఉన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో 4246 మంది వడదెబ్బకు చనిపోవడం ఆందోళన కలిగించింది. ఇందులో ఎక్కువమంది ఉపాధి కూలీలూ గొర్రెల కాపరులూ కావడం విచారకరం. ప్రభుత్వం ఉపాధి కార్మికులకు నీడ, నీళ్ళు ప్రాథమిక వైద్య సౌకర్యాల ఏర్పాటులో విఫలమైంది. ఫలితంగా పేదల మరణాలకు కారణమైంది. ఇప్పుడు తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా అందుకు భిన్నంగా ఏమీలేదు.

రోజూ వివిధ శాఖల పనితీరుపై తీరికలేకుండా సమీక్షలు జరుపుతున్న పాలకులు వడదెబ్బ మరణాలపై ఎందుకు సమీక్ష జరపడం లేదో ఆలోచించుకోవాలి. ఉపాధి పనులు జరుగుతున్న ప్రతిచోటా కూలీలు వడదెబ్బకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ ఆస్పత్రులలో వడదెబ్బకు గురైన వారికి ఇచ్చేందుకు కనీసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో పెట్టలేదు. ప్రభుత్వం వడగాలుల నుండి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు చైతన్య కల్పించటం మరిచింది. మండే ఎండలకు ప్రాణనష్టమే కాదు ఆస్తినష్టం కూడా అధికంగానే జరుగుతున్నది. భూపాలపల్లిలో 20 గుడిసెలు, యాదగిరిగుట్టలో 75 గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. మంచిర్యాలలో షార్ట్ సర్క్యూట్‌తో వెయ్యి బస్తాల ధాన్యం కాలిపోయింది. ఆయా ప్రాంతాలలో అగ్నిమాపక కేంద్రాలు అందుబాటులో లేవు. కోట్లాది రూపాయలు అస్తినష్టం జరుగుతున్నది. ఇప్పటికీ అగ్ని ప్రమాదాలను అరికట్టడంలో ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు.

హైదరాబాద్ సమీపంలో ఉన్న షాద్‌నగర్‌లో ఈవేసవిలో ఒక్కొక్క కుటుంబం మంచినీటి కోసం నెలకు రూ.2,500 ఖర్చు చేస్తున్నారు. తాగునీటి కొరత పల్లెలను పట్టిపీడిస్తున్నది. ప్రత్యామ్నాయం చూడాల్సిన పాలకులు చేతులెత్తేశారు. ఎప్పుడో వచ్చే మిషన్ భగీరథకు పాలకులు ఊదరగొట్టి జనానికి ఎండమావుల్లో నీళ్ళు తాగిస్తున్నారు. గత ఏడాది ప్రయివేటు బావులకు ఇవ్వాల్సిన కోట్లాది రూపాయలు చెల్లించలేదు. ఇప్పుడు బావుల యజమానులు లీజుకివ్వమంటే పాతబాకీ చెల్లించాలని అడుగుతున్నారు. ధనికరాష్ట్రం, బంగారు తెలంగాణ అని బడాయి మాటలు చెప్పే ఏలికలు పేదలకు నీళ్ళు కూడా అందించలేని దుస్థితిలో పడ్డారు.

గత ప్రభుత్వాలలో వడగాలులను ప్రకృాఎతి విపత్తుల కమిటీ పరిధిలో చేర్చేందుకు కొంత చర్చ జరిగింది. కానీ ఫలితం లేదు. మోడీ సర్కారు కూడా ఆవైపు ఆలోచన చేయలేదు. వడగాలులను ప్రకృాఎతి విపత్తుల జాబితాలో చేర్చడం వలన బాధితులకు సత్వరం లబ్ది చేకూరుతుంది. రాష్ట్ర ప్రభుత్వం మీద భారం తగ్గుతుంది. అందుకే వడగాలులను ప్రకృాఎతి విపత్తుల జాబితాలో చేర్చాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రం మీద ఒత్తిడి చేయాలి. గతంలో వడదెబ్బ మృాఎతులకు ఆపద్బంధు పథకం ద్వారా కొంత ఆర్థిక సహాయం అందించేవారు. మృాఎతుల వివరాలు సేకరించేందుకు ముగ్గురు అధికారులతో కిందిస్థాయి కమిటీ కూడా ఉంటుంది. కానీ ఇప్పటివరకూ వడదెబ్బ మృాఎతులను రికార్డు చేయలేదు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించలేదు. ఇప్పటికైనా వడదెబ్బ మృాఎతులకు ఆపద్బంధు పథకం అమలుచేసి ఆర్థిక తోడ్పాటు అందించాలి. వడగాలులను ఎలా ఎదుర్కోవాలో పాలకులు ప్రజలలో చైతన్యం కల్పించాలి. వడదెబ్బ మరణాలను అరికట్టాలి. అందుకు సత్వరమే యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టాలి.

# అరణ్యం

తిప్పర్తి, మేజర్‌న్యూస్ : అడవులు భద్రంగా ఉంటే మనుషులు క్షేమంగా ఉంటారు. ఈ చిన్న విషయం తెలియక కాదు, తెలిసీ అడవుల విధ్వంసాన్ని ఆపలేకపోవడం ఆధునిక మానవుని దుస్థితి. మరీ ముఖ్యంగా సంపన్న వర్గాల, సంపన్నదేశాల విధానాలు అడవుల క్షయానికి దారితీస్తున్నాయి. ఇటీవల అమెజాన్ అడవులు దగ్ధం కావడం పర్యావరణవేత్తల్ని, ప్రకృాఎతి ప్రేమికుల్ని తీవ్ర ఆందోళనకు లోను చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తమ అభివృాఎద్ధికి ఆటంకమైతే అడవుల్ని ఉపేక్షించడం సాధ్యం కాదన్నది పాలకుల సమాధానం.

మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే.. ఆదిమానవుల నివాసం అరణ్యమే. అరణ్యాల్ని దాటుకొని ప్రయాణించే క్రమాన చెట్లని నరికివేసి, వ్యవసాయయోగ్యమైన భూములుగా మార్చారు. అంతమాత్రాన ఇవాళ భారీ ప్రాజెక్టులు, మైనింగ్ తవ్వకాల కోసం వేలాది హెక్టార్ల అడవుల్ని నిర్మూలించడం క్షంతవ్యం కాదు. ఎందుకంటే జీవవైవిధ్యం సమతుల్యం మీదనే మానవుని జీవనం ఆధారపడి ఉంది. ఉత్తరాఖండ్‌లో ఉవ్వెత్తున వచ్చిన వరదలకు, అక్కడ కొండల మీద నిర్మించిన ప్రాజెక్టులే కారణమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు.

మానవుని అవసరాలకు అనుగుణంగా అడవుల్ని ఉపయోగించుకోడంలో తప్పులేదు. అడవుల్లోని జీవ వైవిధ్యానికి, పచ్చదనానికి భంగం కలగకుండా వాటిని వినియోగించుకునే విధివిధానాల్ని అనుసరించాలి. దీనికి భిన్నంగా అడవుల్ని నేలమట్టం చేయడం దుర్మార్గం. ఇది కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కోవడం వంటి ఆత్మహత్యాసదృాఎశ్యమైన చర్య.

ఈ సత్యం అందరికీ తెలుసు. అయినా లక్షల హెక్టార్ల అడవుల నిర్మూలనకు ప్రభుత్వాలు అనుమతించడం వైచిత్రి. కలపదొంగల వల్ల, జంతువుల్ని వేటాడేవారి వల్ల జరిగే నష్టం చాలా చిన్నది. వీరితో పో లిస్తే అడవి ఉనికిని దెబ్బతీసే ప్రభుత్వ విధానాలు అడవులకీ, వాటిని అంటిపెట్టుకొని ఉన్న జనాలకీ తీవ్రమైన శరాఘాతం. ఒకవైపు అటవీభూభాగ విస్తీర్ణం తగ్గిపోతుంటే మరోవైపు ఈ విస్తీర్ణం పెరుగుతున్నట్టుగా ప్రభుత్వం చెబుతున్నది. ఇది అంకెల గారడీ. ఒకప్పుడు మన దేశంలో 30శాతానికి పైగా అడవులు విస్తరించి ఉండేవి. ఇవుడు దేశ భూభాగంలో అటవీ విస్తీర్ణం 21.34శాతం మాత్రమే. దట్టమైన అరణ్యాల జోలికి అసలు వెళ్ళకూడదని అంతర్జాతీయంగా పర్యావరణవేత్తలు పదేపదే చెబుతున్నారు. కానీ మన దేశంలో భారీ డ్యాంల కోసం, రక్షణ విభాగం, జలవిద్యుత్ ప్రాజెక్టులు, గనుల నిర్మాణం కోసం దట్టమైన అరణ్యాల్ని సైతం నిర్మూలిస్తున్నారు. దీని ప్రభావం దీర్ఘకాలికం. జీవవైవిధ్యం దెబ్బతినడమే కాక అకాల వర్షాలు, తుఫాన్లు, వరదలు, భూకంపాలు తలెత్తడానికి దారితీస్తుంది. అభివృాఎద్ధి జరగాలంటే అడవులు అంతరించక తప్పదనే వాదన ముందుకు తెస్తున్నారు.

సూర్య



### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని

## బారి మెజారిటీతో గెలిపించండి



మునుగోడు, మేజర్‌న్యూస్ : నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నిక బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని బారి మెజారిటీతో గెలిపించండి అని బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్ పట్టభద్రులను కోరారు. శనివారం మండలంలోని ఇప్పర్తి గ్రామంలో పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. బిజేపీ పార్టీ అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలంటే బిజెపి పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు అనిమల్ల నాగరాజ, బూతు అధ్యక్షులు పులకరం పెద్ద కిరణ్, గాదె హుస్సేన్, దోటి శ్రీను, చల్ల శివారెడ్డి, గాదె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు

## నడిపితే చర్యలు తప్పవు

### - మైనర్లు వాహనాలు నడిపితే వారితోపాటు

### తల్లిదండ్రులు కూడా శిక్షార్హులే

### - కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి




కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్‌లు లేని 18 వాహనాల పై కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో కేసులు నమోదు చేయడం జరిగింది. జాతీయ రహదారిపై భారీ వాహనాలు నిలపరాదని,వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా నడిపితే కఠిన చర్యలు తప్పవని,ప్రతి రోజూ స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ట్రాపిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోబడతాయని పట్టణ కేంద్రంలోని స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి శనివారం 18 వాహనాల పైన కేసులు నమోదు చేయబడినాయని ఎస్సై తెలిపారు. చాలా మంది వాహనదారులు తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలపై ప్రయాణిస్తున్నారని అది చట్టరీత్యా నేరమని ఇకనైనా తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విదంగా ఉండాలని లేని యెడల వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా తిరిగేవారి పై కఠినంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయబడుతాయి హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు ట్రాపిక్ నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలని, కొంత మంది నంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడుపుతూ అనేక నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. అలాగే ప్రతి వాహనానికి నంబర్ స్పష్టంగా కనిపించే విధంగా నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని లేని యెడల ఎంవీ ఆక్ట్ క్రింద కేసులు నమోదు చేయబడుతాయి అని హెచ్చరించారు. మండల కేంద్రంలో మైనర్లు వాహనాలు నడిపితే ఎంవీ ఆక్ట్ రూల్స్ ప్రకారం తల్లిదండ్రుల పైన కూడా కేసు నమోదు చేయబడుతుందని ఎస్సై రామ్మూర్తి తెలిపారు.

## వ్యక్తిని చితకబాదిన మహిళలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట కొండ పైన బస్టాండ్ లో బస్సు ఎక్కే క్రమంలో తనపై అసభ్యంగా ప్రవర్తించాడని వ్యక్తి నీ చితకబాదిన మహిళలు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి వచ్చిన మహిళ భక్తురాలు దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో బస్సు ఎక్కే సమయంలో తనపై చేయి వేశాడని, చేయి వేసిన అతనిని చితకబాదిన మహిళలు. నేను హ్యాండీక్యాప్డ్ అని బస్సు ఎక్కే క్రమంలో నా చెయ్యి పొరపాటున అమ్మాయిపై పడిందని నా చెయ్యి సరిగా పనిచేయదు అని చెప్పిన వ్యక్తి. సంఘటన జరిగే సమయంలో హెూంగార్డులు, పోలీసులు అక్కడ లేకపోవడం గమనార్హం. యాదాద్రిలో భక్తుల రద్దీ అధికంగా ఉన్న బస్సులు ఎక్కి దగ్గర, బస్టాండ్లో పోలీసులు హెూంగార్డులు లేకపోవడం ఏమిటి అని అసహనం వ్యక్తం చేస్తున్న భక్తులు.

### ఎలక్ట్రిసిటీ బోర్డులో పనిచేస్తున్న

## బిల్ కలెక్టర్‌ల సమస్యలు

## వెంటనే పరిష్కరించాలి

### - జీవో నెంబర్ 11 ప్రకారం

### కనీస వేతనాలు చెల్లించాలి

### - సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి

### నల్ల వెంకటయ్య



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : ఎలక్ట్రిసిటీ బోర్డ్‌లో పనిచేయుచున్న బిల్ కలెక్టర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎలక్ట్రిసిటీ బోర్డ్ డీ.ఈకి సమస్యలతో కూడిన వినతి పత్రంను సీఐటీయూ ఆధ్వర్యంలో అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ బోర్డులో గత 25 సంవత్సరాలుగా బిల్ కలెక్టర్ గా ప్రజలకు సేవలు అందిస్తూ చాలిచాలని వేతనాలతో వారి కుటుంబాలు గడవక ఇబ్బందులకు గురవుతున్నారని వారికి వెంటనే ప్రభుత్వం జీవో నెంబర్ 11 ప్రకారం కనీసం వేతనాలు అందించాలని వారు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈనెల 28న నల్లగొండ ఎస్.సికి వినతిపత్రం సమర్పిస్తున్నట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీఐటీయూ నాయకులు బిజిలి లింగయ్య, బిల్ కలెక్టర్ల సంఘం నాయకులు టీ.లక్ష్మయ్య, ఎం.పర్వత రెడ్డి, బి వెంకటమ్మ, కలీం బాబా, ఎస్ నాగేష్,జై జగన్, ఎన్ ప్రవీణ్, వెంకటయ్య,దివ్యలక్ష్మి ఉన్నారు.

## మన్నెం ప్రతాప్ రెడ్డి మృతి

## కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

నడిగూడేం,మేజర్‌న్యూస్:నడిగూడేం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నెం ప్రతాప్ రెడ్డి శనివారం అనారోగ్యంతో మతి చెందారు. ఈ సం'దర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రతాప రెడ్డి మత దేహాన్ని సందర్శించి నివాలులు అర్పించారు. ప్రతాప్ కాంగ్రెస్ పార్టీ లో నిభ'ద్దత తో పని చేసారన్నారు. ఆయన మతి పార్టీకి తీరని లోటు అన్నారు. ప్రతాప్ రెడ్డి మత దేహానికి పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగా'ఢ సానుభూతి ని వ్యక్తం చేసారు. ఈకార్యక్రమం లో శ్తానిక నాయకులు గుండు శ్రీను,పందిరి వెంకట్ రెడ్డి, ఉపా'ద్యాుడు దున్న శ్రీను,గుండు మహేందర్. ఎలుగూరి నాగరాజు, వెంకట్ రెడ్డి, విజయ్, ఎలక శ్రీఇవాస్ రెడ్డి, మల్లేష్ యాదవ్, విజయరామారావు, నాగరాజు, విజయ్, శ్రీకాంత్ వంశీ వెంకట్‌నారాయణ, పుల్లయ్య పాల్గొన్నారు.

## రక్తదానం మహా గొప్పదానం



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : రక్తదానం మహా గొప్పదానం అని ఎంబిఎం ట్రస్ట్ సభ్యులు అన్నారు. ఉష నర్సింగ్ హోంలో చికిత్స పొందుతున్న దాసరి శ్రీనుకు అవసరమైన ఓ పాజిటివ్ రక్తాన్ని లక్ష్మీపురంకు చెందిన సత్య టివి న్యూస్ రిపోర్టర్ షేక్ అబ్దుల్ రహిముద్దిన్ దానం చేశారు. రహిముద్దిన్ ఇప్పటి వరకు 22 సార్లు రక్తదానం చేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. మాతంగి సురేష్, మంద నాగేంద్రాబు, అఖిల్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## బెల్లం, పటిక పట్టివేత



కోదాడ, మేజర్ న్యూస్ : ఎక్సైజ్ పోలీసుల తనిఖీల్లో 900 కేజీల బెల్లం, 600 కేజీల పటిక పట్టుబడింది. రూ. 8 లఁల విలువ చేసే వాహనాలతో పాటు రూ. 1.25 లఁల విలువైన ెల్లం, పట్టిక పట్టుకొని అయిదుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ శంకర్ తెలిపారు. ఎస్సైలు రామకష్ణ, యాదయ్య, గోవర్దన్ పాల్గొన్నారు. నల్లగొండ డీసీ డీపీఓ లక్ష్మి వీరిని అభినందించారు.

## కోదాడలో పర్యటించిన

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోదాడలో పర్యటించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మాట్లాడలేదు. డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు నివాసానికి ఆయన చేరుకున్నారు. నాయకులను మర్యాదపూర్వకంగా పలుకరించారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, ఎంపీపీ రాణి, నాయకులు పాల్గొన్నారు.

## రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో.

# తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం






నూతనకల్, మేజర్‌న్యూస్ : రేపు జరగనున్న నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య పట్టభద్రులను కలిసి ఓట్లు అడిగి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, నాయకులు పొదిల వెంకటయ్య,లింగాల వెంకన్న గౌడ్, చిర్ర శ్రీనాథ్ గౌడ్, జలగం గౌతమ్, పట్టభద్రులు పిల్లలమర్రి మల్లయ్య, అనంతుల రామకృష్ణ, షేక్ అంజాద్ పాషా, మునిగడప వేణు చారి, జలగం సరస్వతి, మద్దెల మధు, జలగం శ్రీనాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** ఒక్క అవకాశం ఇవ్వండి శాసన మండలిలో మీ వాణిని వినిపిస్తానని






ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పట్టబద్రులను కోరారు.శనివారం మండల కేంద్రంలోని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తి గత క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టోలో పెట్టిన ప్రతి హామీని నెరవేర్చుంది అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అందరికీ న్యాయం చేసే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించారు అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ వచ్చే విదంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఆశీర్వాదంతో మీ ముందుకు వచ్చిన ఆదరించండి అన్నారు. పట్టభద్రులు, మేదావులు అన్ని సంఘాలు ఉద్యోగులు తీన్మార్ మల్లన్న ఓటు వేయాలని కంకణం కట్టుకున్నారనీ అన్నారు. గత ఎన్నికల్లో జరిగిన పొరపాటు మళ్ళీ జరుగకుండా పట్టభద్రుల అంత అండగా ఉండి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు.ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఎంపీ ఎన్నికలో ఏ విధంగా కష్ట పడ్డారో అదే విధంగా ప్రతి పట్టభద్రులను కలసి మొదటి ప్రాదాన్యత ఓటు వేయించాలనీ కోరారు. మునుగోడు ఎంఎల్ఏ ఆశీర్వాదంతో మీ ముందుకు వచ్చానని తెలిపారు. మునుగోడు నియోజకవర్గం పట్టభద్రుల అంత చైతన్య వంతులనీ ఈ నెల 27న సీరియల్ నంబర్ 2కు ఎదురుగా మొదటి ప్రాదాన్యత ఓటు వేయాలని కోరారు. మూడు జిల్లాలకు తీన్మార్ మల్లన్న సుపరిచితుడు అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యను అభ్యసించిన నన్ను పల్లి బఠాణిల అని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని అలాంటి వారికి కర్రు కాల్చి వాత పెట్టడానికి పట్టభద్రుల అంత సిద్ధంగా ఉన్నారన్నారు.గత 10 ఏళ్ళలో నిరుద్యోగులను మోసం చేసిన బిఆర్ఎస్ మళ్లీ ఏమొకం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని సూటిగా ప్రశ్నించారు.అసెంబ్లీ ఎన్నికలో గాడిల పాలనకు సరియైన బుద్ధి చెప్పిన మేదావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు,మళ్లీ ఒకసారి పట్టభద్రుల ఉప ఎన్నికలో అవకాశం ఇచ్చి ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, డిసిసి జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ ,మునుగోడు పిఏసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, బోయ దేవేందర్, పబ్బు రాజు, పాశం సురేందర్ రెడ్డి,ఏ వి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, రావుల రమేష్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, నీయోజకవర్గంలోని వివిధ మండలాల అద్యక్షులు, యువ జన కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.



**చండూర్ :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ పట్టాభద్రులను కోరారు. శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని వంద రోజుల పాలనలోనే 30 వేల ఉద్యోగాలు కాంగ్రెస్ పార్టీ కల్పించిందని అన్నారు. పట్టభద్రులు ఎవరికి ఓటు వేస్తే న్యాయం జరుగుతుంది అని ఆలోచించాలి. తీన్మార్ మల్లన్న నిరుద్యోగులకు, ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా ఉంటారని అన్నారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు నిరుద్యోగ యువత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.



**చింతపల్లి :** ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు భారీ మెజార్టీతో గెలిపించాలని చింతపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మునుకుంట్ల. శేఖర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించడం వల్ల విద్యావంతులు, నిరుద్యోగులు రక్షించడానికి, పోరాడడానికి మండలకి పంపించి నట్లు అవుతుంది అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు విద్యార్థులు, నిరుద్యోగులను మోసం చేసి, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి, లీకేజీలు, స్కాములు చేసి నిరుద్యోగులను ఇబ్బంది పెట్టింది. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి 10 ఏళ్లలో తెలంగాణకు ఒక ఉద్యోగం ఇవ్వలేదు. బిజెపి, బిఆర్ఎస్ పట్టభద్రులను ఓట్లు అడిగే దిక్కు లేదన్నారు. ప్రశ్నించే గొంతుక, నిత్యం ప్రజల, ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి, గత ప్రభుత్వంలో జరిగిన అరాచ కాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి, నికార్సైన జర్నలిస్టుగా పేరుందిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

**చింతపల్లి :** తీన్మార్ మల్లన్నకు మద్దతుగా గోడకొండ్ల గ్రామంతో పాటు మండల




వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. మాల్ వెంకటేశ్వర్ నగర్ లో ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ పట్టభద్రుల దగ్గరికి వెళ్లి ఓటు గురించి అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాస భాస్కర్, అంగిరేకుల గోవర్ధన్, తలారి శీను, బి.శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

**కొండమల్లేపల్లి :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవన్న అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని వర్గాల పట్టభద్రులతో తీన్మార్ మల్లన్నకు అత్యధిక ఓట్లు వేయించే బాధ్యత మున్నూరు కాపు సంఘం నాయకులు తీసుకోవాలని సూచించారు. మున్నూరు కాపు సంఘం కార్పొరేషన్ ఏర్పాటు కోసం గత పది సంవత్సరాలుగా పోరాటం చేస్తే గుర్తించిన కాంగ్రెస్



ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో మున్నూరు కాపు కులస్తులు ఎవరు నిలబడిన పార్టీలకు అతీతంగా మద్దతు తెలిపి వారి గెలుపుకు కృషి చేయాలన్నారు. గ్రామస్థాయి నుండి మున్నూరు కాపు సభ్యులను చైతన్యవంతం చేయాలని సూచించారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు త్వరలో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానంతరం నియోజకవర్గ అధ్యక్షుడు కోట్ల జగదీష్ పటేల్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకట నరసయ్య వాసుదేవులు, నియోజకవర్గ అధ్యక్షులు కోట్ల జగదీష్ పటేల్, కొండమల్లేపల్లి అధ్యక్షుడు పెద్దిశెట్టి సుధాకర్, కోట్ల వెంకటేశ్వర్లు, వాసుదేవులు, గోపర్ల శ్రీను, పన్నాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



**పెన్‌పహాడ్ :** నిత్యం ప్రజల సమస్యలపై తన గలం, కలం ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీసి ప్రశ్నిస్తూ ప్రజలకు అండగా నిలిచిన జర్నలిస్ట్, ప్రశ్నించే గళం తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని మండల కాంగ్రెస్ నాయకులు నారాయణ ప్రవీణ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో రోజులు జైలు జీవితం అనుభవించి, 72 దొంగ కేసులను నమోదు చేసినా తీన్మార్ మల్లన్న వెన్ను చూపకుం డా తన గళం వినిపించాలని అన్నారు. కాంగ్రెస్ బలపరచిన పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, అన్ని వర్గాల ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యం బ్రతకాలన్నా, రాజ్యాంగం అమలు జరగాలన్న కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** 27 జరగబోయే ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని మండల పార్టీ ఉపాధ్యక్షులు అనిరెడ్డి జగన్ రెడ్డి, కాసుల అంజయ్య, చింతల శ్రీశైలం అన్నారు. శనివారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లనను ప్రశ్నించే గొంతును ప్రజల గొంతుగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనునిత్యం నిరుద్యోగుల సమస్యలను వెలికి తీసి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన తీన్మార్ మల్లన్నను గెలిపించుకోవాల్సిన బాధ్యత పట్టభద్రులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, అంబరీష్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు మక్తాల రమేష్ గౌడ్, ఓబిసి కోఆర్డినేటర్ ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు మండల వెంకటేష్, ఎలక రాజు వెంకటయ్య, మాజీ సర్పంచ్ చిన్న లచ్చి లింగస్వామి, నాయకులు, కంటే లింగస్వామి, తొట బాబు, ఆనంద్, వెంకటేశం, రవి, గణేష్, జంగారెడ్డి, మహేష్, గణేష్ పాల్గొన్నారు.

**కోదాడ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను



గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా కోట్యా నాయక్, 7వ వార్డు కౌన్సలర్ 'దరావత్ కైలా స్వామి నాయక్‌లు ప్రచారం చేశారు. నాయకులు ^నోతు గోబ్ర నాయక్, ^నోతు జీవన్ నాయక్, భూక్యా రవి నాయక్, బర్మావత్ రాజు నాయక్, ఆర్ శ్రీను, శివలాల్, శంకర్ పాల్గొన్నారు.

**మునగాల :** కాంగ్రెస్ పార్టీ తోనే అభివద్ధి సా'ద్యం అని కోదాడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందిరి నాగి రెడ్డి అన్నారు.శనివారం మండలం లోని బరాఖత్ గూడేం లో అఖిల హ' నాయకుల తో కలిసి పట్టభ'్రదుల ఎమ్మేల్సీ అభ్యర్ధి తీన్మార్ మల్లన్న విజయాన్ని అకారోస్తూ నిర్వహించిన సమావేశం,ప్రచార కార్యక్రమం లో ఆయన మాట్లాడారు.బీజేపీ తో దేశం సర్వ నాశనం అవుతుందని,బీఆర్ఎస్ కనిపించకుండా పోతుందని పట్టభద్రులు దేశాన్ని కాపడు కోవాలంటే బీజేపీ ని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుళు ఓరుగంటి రవి,వైస్ ఎంపీపీ బుచ్చిపాపయ్య,సిపిఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య,సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభకార్, సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, కార్యవర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరావు,ఉన్నారు.

## ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శేరి అప్పారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని పడమటి తండాకు చెందిన ఆరుగురు కొర్ర గోపాల్, లాలు, అంజా, పెద్ద అంజా, లక్ష్మణ్, బాల్యలు ఈనెల 22న వెల్దండ మండల కేంద్రంలో కల్వకుర్తి–హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారు హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే, మహబూబ్నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ఆదేశానుసారం ఆయన తండ్రి చల్లా రాంరెడ్డి ఆసుపత్రిలో బాధితులను పరామర్శించి ఒకొక్కక్కరికి రూ. 5వేల చొప్పున మొత్తం నగదు రూ. 30 వేలు ఆర్థిక సహాయం చేశారు.

### ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**రేవల్లి మేజర్ న్యూస్ :** కేశంపేట గ్రామానికి చెందిన కంకెల్ల మల్లేష్ వయసు 24 సంవత్సరాలు గల వ్యక్తి తన బాబాయ్ అయిన నాగరాజు దగ్గర పెరిగాడు. అయితే గత కొంతకాలంగా తన ప్రేమ వివాహంపై ఇంట్లో వాళ్ళు మందలించడంతో మనస్థాపనకు గురైనాడు. బాబాయ్ వాళ్ళు వేరే ఊర్లో తేరుకు వెళ్లగా మధ్యాహ్న సమయంలో ఇంటి లోపల ఉరి వేసుకొని చనిపోయాడు. తన బాబాయి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు రేవల్లి పోలీస్ ఎస్ఐ తిరుపతి రెడ్డి తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### పురుగుమందు తాగి మహిళా బలవన్మరణం



**రేవల్లి మేజర్న్యూస్:** రేవల్లి గ్రామానికి చెందిన తప్ప బంగారమ్మ 43 సంవత్సరాల మహిళా తన భర్త వెంకటస్వామి ఇరువురు తరచుగా గొడవపడేవారు, అదేవిధంగా శుక్రవారము సాయంత్రం ఏడు గంటల సమయంలో ఇరువురు ఇద్దరు భార్యాభర్తలు కూలి డబ్బుల విషయంలో కూడా గొడవ పడగా, భర్త డబ్బులు లేవని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాత్రి 9 గంటల సమయంలో ఇంటికి వచ్చేసరికి భార్య తనతో నేను పురుగుల మందుతాగాను నన్ను ఆసుపత్రికి తీసుకువెళ్ళు అని చెప్పడంతో వెంటనే వెంకటస్వామి, తన భార్య బంగారమ్మను రేవల్లి ప్రభుత్వ ఆసుపత్రి తీసుకొచ్చురు, చికిత్స పొందుతూ తెల్లవారుజామున సమయంలో మరణించింది. మృతురాలికి కొడుకు, కూతురు ఉన్నారని, కొడుకు ఆంజనేయులు ఫిర్యాదు మేరకై కేసు నమోదు చేసినట్టు రేవల్లి ఎస్ఐ తిరుపతి రెడ్డి తెలిపారు. అలాగే పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్టు చెప్పారు.

### పిడుగు పడి పశువు మృతి



**వెల్దండ.** మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శుక్రవారం సాయంత్రం నుండి రాత్రి వరకు విచిన గాలులు. వర్షం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో మండల పరిధిలోని చోక్కనపల్లి గ్రామానికి చెందిన ద్యాప చంద్రారెడ్డి చంద్రారెడ్డి కి చెందిన పశువు పిడుగు పడి మృతి చెందింది. పశు వు విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల కారణంగా పలువురి రైతుల పశువులు కోల్పోతున్నారని ప్రభుత్వపరంగా వీరికి ఆర్థిక సహాయం అందించాలని మండల రైతులు కోరుతున్నారు

# సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

## : సిఐటియు రాష్ట్ర నాయకులు గోపాల్




**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ అన్నారు. శనివారం సిఐడి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ తరగతుల్లో వర్తమాన రాజకీయాలు అంశంపై ఆయన మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చిందని. పెట్టుబడుదారుల లాభాలే లక్ష్యంగా పనిచేస్తుందని విమర్శించారు. పని గంటలు పెంచి కార్మిక చట్టాలను తుంగలో తొక్కిందన్నారు. యాజమాన్యాలే కార్మిక సంఘాలను శాసించే స్థాయికి పాలకులు యాజమాన్యాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు.కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కురుమూర్తి, చంద్రకాంత్, గాలన్న, రాజకుమార్, ఆంజనేయులు, రాజు పాల్గొన్నారు.

# మాజీ వైస్ ఎంపీపీ నారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నవాబ్పేట మేజర్న్యూస్:** నవాబ్పేట మండలపరిధిలోని తీగలపల్లి గ్రామానికి బీఆరెస్ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ నారాయణ తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు ఆరు గ్యారంటీల అమలుపై తమ గ్రామంలో పకడ్బందీగా అమలు చేసేందుకు కృషి చేస్తామని గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరుకు కృషి చేస్తామని వైస్ ఎంపీపీ నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భీమయ్య చెన్నయ్య భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణకై నడుం బిగించిన ఎస్ఐ





**ఐజ మేజర్ న్యూస్ :** పట్టణ ఎస్సై విజయ్ భాస్కర్ శనివారం ప్రజల రక్షణకై నడుం బిగించాడు అయిజ గద్వాల్ రోడ్డు నందు భారత్ మాల సిక్స్ లైన్స్ దగ్గర అనేక చోట్ల చాలా లోతుగా గుంతలు పడ్డాయి వాహనదారులు ఎన్నోమార్లు ప్రమాదాలకు గురైన సంగతి తెలుసుకున్న సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ స్పందించి ప్రమాదం జరగకుండా నివారించేందుకు పెద్ద ఎత్తున అ గుంతలకు మొరం వేయించి డోజర్ తో చదును చేయించాడు ఈ విషయమై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులు ప్రభుత్వాలు ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడంతో రాత్రి వేళల్లో గుంతలు పడిన రోడ్డుమీద వాహనదారులు ప్రమాదాల గురై వికలాంగులుగా మారారని అలాగే కొన్ని సందర్భాల్లో ఆ రూట్లో ప్రాణాలు విడిచిన వైనం చూసాము ఇలాంటి సేవ చేసేందుకు ముందుకు వచ్చిన ఆయనను పలువురు అభినందించారు. ఆయన వెంట ఏ ఎస్ ఐ జయన్న తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి జిల్లా అండర్ 17, 19 బ్యాడ్మింటన్‌లో మెరిసిన వనపర్తి జిల్లా వాసి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో భాగంగా నిర్వహించిన ఉమ్మడి జిల్లా అండర్ 17, 19 బ్యాడ్మింటన్‌లో సింగిల్స్, డబుల్స్‌లో గంధం సంతోష్ గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన గంధం విష్ణుమూర్తి, లక్ష్మి దంపతుల రెండవ కుమారుడు సంతోష్ హైదరాబాద్ లోని ప్రముఖ బ్యాడ్మింటన్ సెంటర్లో కోచింగ్ తీసుకుని తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలలో ఎన్నో బ్యాడ్మింటన్ పోటీలలో ప్రతిభ కనబరిచాడు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో శనివారం నిర్వహించిన అండర్ 17, 19 బ్యాడ్మింటన్ పోటీలలో సత్తాచాటి ప్రతిభ కనబరిచడంతో తల్లిదండ్రులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని పలువురు అభినందించారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న యూజీ పరీక్షలు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ప్రశాంతంగా యూజీ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఎల్ ఎన్ ఆర్ ,కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, శాంతి నగర్ పరీక్షా కేంద్రంలో రోజు ఉదయము %××% సెమిస్టర్ పరీక్షకు 185 విద్యార్థులకు గాను 167 మంది ,మధ్యాహ్నం 175 విద్యార్థులకు గాను 168 మందివిద్యార్థులు హాజరయ్యారని,25 మంది గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ డా %బా% రవికుమార్ అన్నారు.

# లూజ్ విత్తనాలు కొనకండి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జిల్లేకల్ కొంకల గ్రామాలలో రైతు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రాధా నిర్వహించారు. ఈకార్యక్రమంలోవ్యవసాయ అధికారి మాట్లాడుతూ లూజుగా ఉన్న సంచిలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు రైతులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరనే విత్తనాలు తప్పనిసరిగా రసీదు కూడా తీసుకోవలెను. ఎవరైనా గ్రామాలలో విత్తనాలు అమ్ముతుంటే మాకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలోఏఈఓరవీందర్ రెడ్డి విమల రైతులు పాల్గొన్నారు.

# వెన్న ఈశ్వరప్పకు డాక్టరేట్ ప్రధానం



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం వెన్నచెడ్ గ్రామానికి చెందిన వెన్న ఈశ్వరప్ప ప్రభుత్వ ఉద్యోగానికి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని గత కొన్ని ఏళ్ల నుంచి అర్బన్,రూరల్ ఏరియాలలో పేద ప్రజలకు అందిస్తున్న సామాజిక సేవాను గుర్తించి మదర్ థెరిస్సా యూనివర్సిటీ ఆస్ట్రేలియా వారు శనివారం బెంగళూరు లో వెన్న ఈశ్వరప్పకు డాక్టరేట్ ను ప్రధానం చేశారు. లయన్స్ క్లబ్ హైదరాబాద్ ఎలైట్,లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ చార్టర్డ్ సెక్రటరీగా, మోటివేషనల్ స్పీకర్, వ్యక్తిత్వ వికాస శిక్షకునిగా,రాష్ట్ర వీరశైవ లింగయత్ గౌరవ అధ్యక్షునిగా పేద ప్రజలకు అండగా ఉంటూ వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వ్యక్తికి డాక్టరేట్ రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# దామరగిద్ద మండలంలో పర్యటించిన కలెక్టర్





**నారాయణపేట, మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం జిల్లాలోని దామరగిద్ద మండలంలో పర్యటించారు. మండలంలోని ఉడ్మల్ గిద్ద, కాన్ కుర్తి బాలికల ప్రాథమిక పాఠశాల, కేంద్ర ప్రాథమిక పాఠశాల, లోకుర్తి, ఆశన్ పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అయ్యవారిపల్లి పాఠశాలతో పాటు దామరగిద్ద మండల కేంద్రంలోని సి పి ఎస్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, నెలాఖరులోపు పనులన్నీ పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ దామరగిద్ద మండల మహిళ సమాఖ్య భవనంలో స్కూల్ యూనిఫాం ల స్టిచ్చింగ్ ను పరిశీలించారు. యూనిఫాంలను వీలైనంత తొందరగా కుట్టాలని మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దామరగిద్ద ఎంపీడీవో, పీఆర్ ఏ ఈ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# గొంతు వాపు టీకాల పంపిణీ



**వడ్డేపల్లి మేజర్ న్యూస్.** ఆరోగ్య వంతమైన పశు సంపద కోసం పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని మండల పశు వైద్య అధికారి డాక్టర్ పుష్పలత అన్నారు. 25.న శనివారం వడ్డేపల్లి మండలం కొంకల గ్రామం లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొంతు వాపు, జబ్బ వాపు వ్యాధి నివారణ టీకాలు 41మంది రైతులు ఎద్దులు, ఆవులు 96, గేదెలు 128 మొత్తం 224పశువుల కు చేయనైనది. రైతులు పొలాలు, పంటలు సాగు తో పాటు ప్రతీ ఒక్కరూ పశు సంపద ను పెంచుకొని ఆర్థికము గా ఎదగాలన్నారు. ప్రకృతి సహకరించక పంటలు దిగుబడి లేక నష్టం కలిగినా పశువుల సంపద ద్వారా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి (%ఎశ్రీశీ)జూ%. వరప్రసాద్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ (%బాయిఖ%) లతీఫ్, ఓ ఏస్ రవి కిరణ్ పాల్గొన్నారు.

# అధిక ధరలకు అమ్ముతున్న డీలర్ల పై చర్యలు తీసుకోవాలి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** నకిలీ విత్తనాలు, అధిక ధరలకు అమ్ముతున్న డీలర్ల పై చర్యలు తీసుకోవాలని కిసాన్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు అన్నారు. మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్ కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. శాంతినగర్ లోని కొందరు డీలర్లు ఎమ్మార్పీ రేటకంటే అధిక ధరలకు అమ్ముతున్నారు అని అన్నారు. యూఎస్ కంపెనీకి చెందిన 7067 అనే పతి రకాన్ని 864 రూపాయలకు ఇవ్వాల్సింది పోయి 1500 నుంచి 1800 రూపాయలకు అమ్ముతున్నారని ఆయన అన్నారు. అధిక ధరలకు అమ్ముతున్న మన గ్రోమోర్ కంపెనీ పై వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. డిమాండు ఉన్న కంపెనీలను తీసిపెట్టి డిమాండ్ లేని కంపెనీలను రైతులకు అంటగడుతున్నారని అన్నారు. సీజన్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మవచ్చు అనే ఉద్దేశంతో ఇలా డీలర్లు చేస్తున్నారని ఆవేదన చెందారు. సమావేశంలో పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి,బతుకన,పచ్చర్ల కుమార్,లక్ష్మీపతి, సుధాకర్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని

# ఈనెల 27న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చేయండి

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి



**చారకొండ,, మేజర్‌న్యూస్:** ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 27న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి అన్నారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండపల్లి బాలస్వామి మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన అన్నారు. పని ప్రదేశంలో కూలీలకు మెడికల్ కిట్లు మంచినీళ్లు టెంట్లు దూర ప్రాంతాల్లో ఉన్న పని ప్రదేశానికి వాహన సౌకర్యం కల్పించాలని అన్నారు. కూలీలకు భద్రత కల్పించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు మండలంలోని కూలీలందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సూర్య



## ఏకరూప దుస్తులను కుట్లలో నాణ్యత పాటించాలి

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ఏకరూప దుస్తులను కుట్లలో నాణ్యత పాటించాలని ఎంపీడీవో జె వెంకటేశ్వర్ రావు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను మహిళ సంఘాల ద్వారా మండల కేంద్రంలో కుట్టిస్తుండగా కుట్టుమిషన్ కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తిచేయాలని దుస్తులు కుట్టడం పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అజయ్ నాయక్, ఏపీఓ రవి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## లైసెన్స్ డీలర్ల వద్దే విత్తనాలు కొనాలి

**- ఎమ్మార్పీ ధరకు 864 ఎక్కువ అమ్మితే కఠిన చర్యలు - ఏవో శ్రవణకుమారి**





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని రైతులందరూ లైసెన్సు కలిగిన డీలర్ల వద్ద విత్తనాలు కొనాలని, రైతుల కొనేటప్పుడు బిల్లు, రసీదు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.శ్రావణ కుమారి రైతులకు సూచించారు. మండలంలోని ఎవరైనా డీలర్లు 864 రూపాయలు మించి అమ్మితే వారి లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. వింజమూరు రెవెన్యూ పరిధిలోని నరసింహాపురం, కురుమ పెల్లి రెవెన్యూ పరిధిలోని మోదుగుల మల్లేపల్లి గ్రామంలో, నర్సర్లపల్లి గ్రామంలో, మదనాపురం గ్రామంలో రైతులకు విత్తనాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. నకిలీ విత్తనాలు కొనీ మోసపోవద్దని, గ్రామాలలో లూజు విత్తనాలు అమ్మితే తమకు సమాచారం అందించాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. ఏఈఓలు నరసింహ, బాలాజీ నాయక్, మధు, మాధురి, రైతులు, తదితరులు ఉన్నారు. గ్రామాలలో నకిలీ విత్తనాల సమాచారం ఉంటే తమ ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఏవో పి.శ్రావణ కుమారి తెలిపారు. ఫోన్ నెంబర్. వ్యవసాయ అధికారి.7288894181 పోలీస్ స్టేషన్ నెంబర్ 100.

## వెంటనే రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలి

**బీఆర్ఎస్ దారిలో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్**

**బీజేపీ జాతీయ ప్ర'దాన కార్యదర్శి బండి సంజయ్**





కోదాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం వెంటనే రైతులకు రూ. 2 ల'లు రుణమాఫీ చేయాలని బీజేపీ జాతీయ ప్ర'దాన కార్యదర్శి బండి సంజయ్ డిమాండ్ చేశారు. పట్టణంలో ఏర్పాటుచేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలో నడిచి రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. ముఖ్యమంత్రికి రైతుల కంటే ఎన్నికలే ముఖ్యం అయ్యాయని వాపోయారు. బీజేపీ కార్యకర్త సైనికుడి మాదిరి పనిచేసి హామీలు అమలుచేసేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ నాయకులు'్బా భాగ్యరెడ్డి, సంకినేని వెంకటేశ్వరరావు, సైదిరెడ్డి, పత్తిపాటి విజయ్, మనోహర్ రెడ్డి, చల్లా శ్రీలతరెడ్డి, యశ్వంత్, కనగాల నారాయమ, 'ాలిశెట్టి కష్ణయ్య, యాదా రమేష్, నూనె సులోచన, డాక్టర్ అంజి యాదవ్, ఓరుగంటి కిట్టు, కనగాల వెంకట్రామయ్య, సాతులూరి హనుమంతరావు, జుట్టుకొండ బసవయ్య పాల్గొన్నారు.

## మోసపూరిత హామీలతో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్

**బీజేపీ సీనియర్ నాయకులు నారపరాజు రామచందర్‌రావు**



కోదాడ, మేజర్‌న్యూస్ : మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అ'దికారంలోకి వచ్చిందని బీజేపీ సీనియర్ నాయకులు నారపరాజు రామచందర్‌రావు విమర్శించారు. పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అ'దికారంలోకి వచ్చి 5 నెలలు దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు హామీలు నెరవేర్చలేకపోతుందన్నారు. ప్ర'దాని మోడీ ఆ'ద్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ఆకాం'లకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి తొలి ప్రా'దాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పట్టభద్రులు తమ ఓటు ద్వారా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి వచ్చేలా విల'ణ తీర్పుఇవ్వాలని పిలుపునిచ్చారు. నాయకులు భాగ్యరెడ్డి, విద్యాసాగర్, కనగాల నారాయణ, అక్కిరాజు యశ్వంత్, నూనె సులోచన, కవితారెడ్డి, ఓరుగంటి కిట్టు పాల్గొన్నారు.

**ధర్మారెడ్డిపల్లిలో ఈదురు గాలుల బీభత్సంతో**

## దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించిన తహసిల్దార్

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ధర్మారెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం ఈదురు గాలుల బీభత్సంతో ఇండ్ల పైకప్పులు ధ్వంసమై దెబ్బ తినడంతో శనివారము మండల తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి వారి ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా 2 రేకుల ఇండ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, 15 రేకుల ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని గుర్తించారు. అక్కడ ఎటువంటి ప్రాణనాష్టం కలగలేదని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ఆస్తి నష్టాన్ని వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని వారు తెలిపారు. వారితోపాటు ఎం.ఆర్.ఐ వెంకట్ రెడ్డి, సెక్రటరీ పరమేష్ తదితరులు ఉన్నారు.



## రైతులు ఆందోళన చెందవద్దు

**చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం**

**పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి**



బీబీనగర్,మేజర్,న్యూస్‌: వరి 'దాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మండలంలోని వివి'ద గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రారంభించిన్నప్పటికి అకాల వర్షాలు రావడంతో కొనుగోలు విషయంలో ఆలస్యం జరిగిందని తెలిపారు.కొనుగోళ్లను వేగవంతం చేశామని,రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురి కావద్దని సూచించారు.రైస్ మిల్లుల యాజమాన్యంతో మాట్లాడానని లోడ్ అయిన 'దాన్యం వెంటనే అన్‌లోడ్ చేసుకోవాలని వారిని కోరినట్లు తెలిపారు.దాదాపు అన్ని గ్రామాలలో కొనుగోళ్లు చివరికి వచ్చాయని ఇంకా మూడు,నాలుగు రోజుల్లో అన్ని కేంద్రాల్లో పూర్తి చేస్తామని తెలిపారు.తడిసిన,చివరకు మొలకెత్తిన గింజను కూడా ప్రభుత్వం కొంటుందని,రైతులను అన్ని వి'దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని రైతులు ఆదైర్య పడవద్దని కోరారు.